# మహిమ పరుచుట

## Glorified

**పాఠ్యోద్దేశము :** నిత్యత్వములో దుర్నీతి లేనందున దేవునితోగల మన నిత్యత్వము మహిమకరమైనదిగా ఎలా ఉండునో చూపించుట

**లేఖనము :** రోమా 8:10,11,18-25; 1 కొరింథీ. 15:35-49.

## పాఠము

ఆదాము హవ్వలు పాపము చేసినప్పుడు వారు జీవవృక్షమునుండి వేరు చేయ బడిరి; ప్రతిఫలముగా భౌతికముగా వారు చనిపోవుట ప్రారంభించారు (ఆది. 3:22-24). ఆత్మీయముగా వారు చెడిపోయిరి మరియు భౌతికమైన చెడుకు కూడా వారు లోన య్యారు. పాపమువలన వారు మాత్రమే ఈ చెడుకు లోనైయుండలేదు. దేవుడు తన యావత్తు సృష్టినంతటిని నిరర్థకమైన దుర్నీతి స్థితికిలోనగునట్లు తెచ్చెను (రోమా 8:20).

క్రైస్తవులు క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి కొరకు ఎదురుచూస్తున్నారు (2 పేతురు 3:10-13). మనమిప్పుడు జీవిస్తున్న ఈ సృష్టి దాని దుర్నీతికరమైన స్థానము నుండి విడిపించబడి క్రైస్తవులు ఆనందించుటకు నిరీక్షిస్తున్న అదే స్వేచ్ఛలోనికి వచ్చును (రోమా 8:21, 22). చివరి సమయములో ప్రస్తుతము భౌతిక రూపములో ఉన్న దంతయు గతించిపోవునని మనము గ్రహించుదుము (1 కొరింథీ. 7:31). "క్రొత్త దంతయు" ఆత్మీయమైనదిగా నుండును (2 కొరింథీ. 5:1-5; 1 యోహాను 3:1-3; ప్రకటన 22:14).

క్రొత్తనిబంధనను అంగీకరించుటకై మనకు సహాయము చేయు నిమిత్తము క్రీస్తు నందు దేవుడు అనేకమైన ఆశీర్వాదములు ఇచ్చెను. కాని మనకోసం మరొక గొప్ప ఆశీర్వాదము వేచియున్నది. భౌతిక మరణము దేవుడు మనకిచ్చు చివరి ఆశీర్వాద మైయున్నది. పరిశుద్ధాత్మ సహవాసమును ఆనందించు మనము కుమారులుగా అగుటకు ఆశతో ఎదురుచూచు చున్నాము. మనము దేవుని చేత ఆయన బిడ్డలముగా స్వీకరించబడితివి మనము దేవుడ్ని మన తండ్రిగా అంగీకరించియున్నాము. కాని ఈ భౌతిక శరీరములో మనముండగా చివరి స్వీకారము వాస్తవముగా మారలేనిదిగా ఉన్నది. మన ద్వంద్వ స్వభావమును బట్టి ఇది వాస్తవమై యున్నది. "ఆదామునందు" ఉన్న సమస్యల నుండి మనము విమోచింపబడితిమి. ఇప్పటికి మన భౌతిక శరీరములనుండి మనము తప్పక విమోచింపబడవలెను (రోమా 8:22-25).

ఈ సమయములో మన పరిస్థితి పౌలు చేత వివరించబడినది. "క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతివిషయమై జీవము కలిగియున్నది." రోమా 8:10. మన క్రొత్త జన్మలో మన అంతరంగ పురుషుడు చనిపోయి క్రీస్తుతో పునరుత్థానము పొందెను. ఆయన స్వభావమును మనము వృద్ధి చేసుకొనుచున్నామనే వాస్తవము యొక్క సద్గుణమును బట్టి క్రీస్తు మనలో ఉన్నాడు. ఇది మన జీవితములలో దేవుడు పనిచేయు నీతియై యున్నది; కాబట్టి, మన అంతరంగపురుషుడు మాత్రమే దేవుని పట్ల సజీవమైయున్నది బాహ్య పురుషుడు చనిపోలేదు; అయిననూ, దాని పాప స్వభావమును బట్టి అది మరణమునకు లోనవునది (1 కొరింథీ. 15:22). ఇది ఒక విశేషమైన పరిస్థితి. మన "స్వభావము" సజీవముగా ఉన్నది గనుక మన ఆత్మీయ శరీరములోకి వెళ్ళుటకు మన భౌతిక శరీరమునుండి మనము తప్పక క్రమక్రమముగా బయటపడవలెను. ఇది జరిగినప్పుడు దానిని మరణము అని మనము పిలుస్తాము (యాకోబు 2:26). అయినప్పటికిని, క్రైస్తవులకు ఇది భయంకరమైనది కాదు. ఇది మనము భౌతిక రూపములో జీవించు చుండగా దేవుని నుండి చివరి ఆశీర్వాదము (1 కొరింథీ. 15:42-44).

*మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపచేయును.* *రోమా 8:11.*

మన ప్రభువు ఒకవేళ మన కొరకు ముందుగా రానట్లయితే మనము భౌతికముగా మరణించు సమయమొకటి వచ్చును (2 థెస్స. 4:13-18). యేసుతో మన అంతరంగ పురుషుడు చనిపోయి మరలా సజీవమైయున్నట్లుగా మన క్షయమగు శరీరము భౌతికమరణములో చనిపోయినప్పుడు అది కూడా సజీవముగా చేయబడును. పరిశుద్ధాత్మ మనలో నిజముగా జీవించుచున్నట్లయితే ఇది నిజమౌతుంది. మన భౌతిక మరణమునకు ముందు ఒకవేళ యేసు వచ్చినట్లయితే మన క్షయమగు శరీరము అక్షయమైనదిగా మారును (1 కొరింథీ. 15:35-38, 51-54).

మృతులు ఎలా లేచును? మరియు ఏ రకమైన శరీరముతో వారు వచ్చుదురు? క్రైస్తవులు జవాబు మాత్రమే కలిగియుండరు, కాని భౌతిక మరణము వరకు విశ్వాసము చేత జీవించుట కొనసాగించువారు పరిష్కారమును కలిగియుందురు (హెబ్రీ.11:13). మరణభయమునుండి విమోచింపబడిన జీవితమును మనము జీవించెదము (హెబ్రీ. 2:14,15). ఖచ్చితముగా పౌలు చెప్పినట్లుగా మనము పరిగణించగలము. "మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని ఎంచుచున్నాను" (రోమా 8:18).

ఆదామునందు ఉన్న ప్రజలందరు మంచి చెడ్డల తెలివిని కలిగియుంటారు ఎందుకంటే ఆదాము హవ్వలు పాపము చేసారు. ఎల్లవేళలా అందరు మంచిని ఎన్నుకొనుటకు విఫలమవుదురు. తరువాత వచ్చునది పాపమై చెడుయైయున్నది. పాపమునకు దండన మరణమైయున్నది. ఏ ఒక్కరు తప్పించుకోలేరు. మన మనస్సు మరియు మనస్సాక్షి మనము పాపము వలన అవమాన

భరితమైయున్నామని నిర్ణయించుకొను దశకు పరిపక్వత చెందుటకై సరిపోవునంతగా వారు జీవించిన యెడల ప్రజలందరు ఆత్మీయముగా చనిపోవుదురు (రోమా 2:14,15; 12:9; 16:19). వాస్తవముగా మనము ద్వంద్వ స్వభావముతో కూడిన జీవించు ప్రాణియైయున్నాము. ఆత్మీయముగాను మరియు భౌతికముగాను చనిపోవుటకు మన కోసం దేవుడు చాలా ప్రత్యేకమైన ఏకైక మార్గమును అనుగ్రహించెను. శాపమునకు బదులుగా ఆశీర్వా దముగా ఉండుటకు క్రైస్తవుల కొరకు ఆ రెండు మార్చబడగలవు.

మన అంతరంగపురుషుడు యేసుతో చనిపోయి బాప్తిస్మమునందు దేవుని కుమారుని వలె సజీవముగా మారును. మన బాహ్యపురుషుడు తరువాత చనిపోవును కాని పరిశుద్ధాత్మ శక్తి చేత సజీవముగా చేయబడి మహిమ పొందుటకు తయారు చేయబడెను. మనము ద్వంద్వ స్వభావము కలిగియున్నప్పటికిని ఒక భాగము ఒకసారి చనిపోవును, మరొక భాగము తరువాత చనిపోవును. రెండు భాగములు వాటి మరణము తరువాత చక్కగానుండును. ఎందుకంటే రెండు విషయములలో అవి మంచి స్థితికి పునరుత్థానము చెందెను.

చెడునుండి, దుర్నీతినుండి విడిపించబడుటకు సృష్టి మూలుగుచున్నది. చెడు శరీరము నుండి విడిపించబడుటకు క్రైస్తవులు మూల్గుచున్నారు. మధ్య సమయములో దేవునికి మనము చేయు ప్రార్థనలలో పరిశుద్ధాత్మ మూలుగును. "మనము చూడనిదాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము" (రోమా 8:25). యేసుతో మనము మహిమ పరచబడుటకు వేచియుందుము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. 2 పేతురు 3:11-13 మరియు రోమా 8:20-23ను అభ్యసించుము. ఈ ప్రస్తుత సృష్టి మరియు క్రొత్త ఆకాశము క్రొత్త భూమి మధ్య ఉన్న సంబంధము ఏమిటి?
2. ఈ సృష్టిని దాని ప్రస్తుత నిష్ప్రయోజనమునకు ఆధీనము చేసినది ఎవరు?
3. ఈ లోకములో ఉండగా ఒక నమ్మకమైన క్రైస్తవునికి దేవుడిచ్చు చివరి ఆశీర్వాదము ఏమిటి?
4. ఈ లోకములో మనము జీవించుచుండగా దేవుని కుమారులుగా మన స్వీకరణ సంపూర్తి చేయబడుట అసాధ్యము ఎందుకు?
5. రోమా 8:10 ప్రకారము క్రీస్తునందు ఒక నమ్మకమైన క్రైస్తవుని ప్రస్తుత వాస్తవమును వివరించుము?
6. ఒక క్రైస్తవుడు వెళ్లు మరణము యొక్క రెండు స్థితులను వివరించుము అది భయంకరమైనది కాదు ఎందుకు?
7. రోమా 8:11ను వివరింపుము?
8. 1 కొరింథీ. 15:35-50 నుండి విత్తనమును విత్తుట మరియు క్రొత్త యొక్క ఉత్పత్తి రోమా 8:11 యొక్క మీ వివరణకు ఎలా సంబంధించినదిగా ఉండును?
9. క్రైస్తవులమైన మనం భౌతికంగా చనిపోయినప్పుడు క్రొత్త శరీరమునకై నిరీక్షణ కలిగియుండునట్లు మనతో ఎవరు ఉండాలి?
10. ఒక క్రొత్త శరీరమును గూర్చిన నిరీక్షణవలన మన ప్రస్తుత మానసిక వాతావరణముపై ఉండు ప్రభావము ఏమిటి?